క్లుప్తంగా

బదిలీ ఉద్యోగికి సత్కారం



అనూషను సత్కరిస్తున్న ఉద్యోగులు

కవిటి: మండలంలోని వరక గ్రామసచివాలయంలో గ్రేడ్–3 పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన బార్ల అనూష బదిలీపై వెళ్లిపోయారు. దీంతో ఆమెను సచివాలయ సిబ్బంది మంగళవారం ఘనంగా సత్కరించారు. అనూష పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తూ ఏపీపీఎస్సీ గ్రూప్–4 పరీక్షల్లో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగానికి ఎంపికై.. కవిటి రెవెన్యూశాఖలో చేశారు. సర్పంచ్ సావిత్రి పురియా, పంచాయతీ సిబ్బంది అశోక్ తదితరులు పాల్గొన్నారు.

తక్షణసాయం అందజేత



కవితకు సాయాన్ని అందజేస్తున్న నాయకులు

మందస: మూలిపాడు గ్రామానికి చెందిన కలిగాన తారకేశ్వరరావు ఇటీవల మరణించాడు. ఇతను వైఎస్సార్ బీమా పాలసీదారు. దీంతో తక్షణ సాయంగా నామినీగా ఉన్న మృతుని భార్య కవితకు రూ. పది వేలు మంజూరైంది. ఈ మొత్తాన్ని సర్పంచ్ గుసిరి వెంకటరావు, దడ్ల కిరణ్‌కుమార్‌లు మంగళవారం కవితకు అందజేశారు. కార్యక్రమంలో సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ దువ్వాడ కీర్తన, పార్టీ నాయకులు నగిరి విశ్వనాథం, తెంబ మురళీకృష్ణ, గ్రామవలంటీరు సుమలత పాల్గొన్నారు.

జిల్లా పశుగణాభివృద్ధి సంఘం సభ్యురాలుగా గుణమ్మ



సంఘం సభ్యులతో గుణమ్మ

నందిగాం: జిల్లా పశుగణాభివృద్ధి సంఘం సభ్యురాలుగా పోతులూరుకు చెందిన తమిరె గుణమ్మను జిల్లా కలెక్టర్ నియమించారు. నియామకానికి సహకరించిన వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి, ఎమ్మెల్సీ శ్రీనివాస్, మంత్రులు ధర్మాన ప్రసాదరావుకు, సీదిరి అప్పలరాజుకు, బొత్స సత్యనారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్‌కు గుణమ్మ ధన్యవాదాలు తెలియజేశారు.

టెక్కలిలో క్రిస్మస్ వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న పాస్టర్లు

టెక్కలి రూరల్: టెక్కలి పరిసర ప్రాంతాల్లో ఉన్న వివిధ చర్చిల పాస్టర్ల ఫ్యామిలీ క్రిస్మస్ వేడుకలను మంగళవారం స్థానిక తెలుకల వీధిలోని బైబిలు మిషను మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి విశాఖ నుంచి సీహెచ్ విజయ్‌కుమార్, కాశీబుగ్గ నుంచి డి.బోసుబాబు ముఖ్యఅతిథులుగా హాజరై తమ సందేశాన్ని వినిపించారు. టెక్కలిలోని వివిధ చర్చిలకు చెందిన పాస్టర్లు పి.కృపానందం, పి.కాలేబు, ఇమ్మానుయేలు పాల్గొన్నారు.

'ఆడుదాం-ఆంధ్రా' కిట్లు పంపిణీ



క్రీడా కిట్లను పంపిణీ చేస్తున్న ఎంపీడీవో ప్రేమలీల తదితరులు

సంతబొమ్మాళి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 'ఆడుదాం–ఆంధ్రా' క్రీడా కిట్లను పంచాయతీ కార్యదర్శులకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రేమలీల మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'ఆడుదాం–ఆంధ్రా' కార్యక్రమంలో భాగంగా క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ బ్యాడ్మింటన్ ఆటల పోటీలను గ్రామస్థాయిలో నిర్వహిస్తామన్నారు. ఆటలపై ఆసక్తి ఉన్నవారు సచివాలయాల్లో పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎం.అప్పారావు, పి.రామకృష్ణ పాల్గొన్నారు.

కొత్తపారసాంబలో పారిశుద్ధ్య పనులు

కాశీబుగ్గ: మున్సిపాలిటీలోని పదో వార్డు పరిధి కొత్తపారసాంబ గ్రామంలో మంగళవారం ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టారు. వార్డులో నెలకున్న సమస్యలపై కౌన్సిలర్ శర్వాణ గీత మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో పారిశుద్ధ్య పనుల్లో భాగంగా రోడ్లపై పేరుకుపోయిన చెత్తను తొలగించారు. జేసీబీతో కాలువల్లో పేరుకుపోయిన పూడికను, హరిజన వీధికి వెళ్లే రోడ్డులో జంగిల్ క్లియరెన్స్ చేపట్టారు. కౌన్సిలర్ శర్వాణ గీతతో పాటు గ్రామ పెద్దలు పనులను పర్యవేక్షించారు.

ఓటర్ల జాబితాలో.. తప్పులు సవరించాలి



సోంపేట: సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో భరత్ నాయక్

మందస: ఓటర్ల జాబితాలోని తప్పులను సవరించాలని పలాస రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్.భరత్‌నాయక్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఒకే వ్యక్తి రెండు చోట్ల, ఒకే ఫొటోతో ఇద్దరు వ్యక్తులకు, ఇద్దరు వ్యక్తులకు ఒకే ఫొటో ఉంటున్నాయన్నారు. రెండు పోలింగ్ స్టేషన్లలో ఒకే వ్యక్తి ఓటు కలిగి ఉండడం తదితర సవరణలను ఈ నెల ఏడో తేదీలోగా సరి చేయాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ బడే పాపారావు, డిప్యూటీ తహసీల్దార్ మద్దిల కృష్ణమూర్తి, ఎలక్షన్ డీటీ రాంబాబు, సీనియర్ అసిస్టెంట్ కృష్ణచంద్ర రాళో, ఏఎస్ఓ గణపతి, సూపర్‌వైజర్లు, బూత్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు.

బీఎల్‌వోలు సక్రమంగా పని చేయాలి

సోంపేట: బూత్ లెవల్ అధికారులు ఓటర్ల నమోదు, సవరణ ప్రక్రియలో సక్రమంగా విధులు నిర్వహించాలని పలాస ఆర్డీవో భరత్ నాయక్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌వోలతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆర్డీవో మాట్లాడుతూ.. ఓటర్ల జాబితాలో ఎటువంటి తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో అందరికీ అందుబాటులో ఓట్ల జాబితా ఉంచాలన్నారు. జాబితాల్లో తప్పులు ఉంటే దరఖాస్తులు తీసుకుని వెంటనే సరిచేయాలన్నారు. బూత్ లెవల్ అధికారులు పని తీరు సక్రమంగా ఉండాలని, ఎటువంటి ఫిర్యాదులు వచ్చిన చర్యలు తప్పన్నారు. తహసీల్దార్ ఎస్.సత్యన్నారాయణ పాల్గొన్నారు.

బీసీ రథయాత్రను విజయవంతం చేయాలి



కంచిలి: కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ రామారావు, సంఘ ప్రతినిధులు

కంచిలి: ఈ నెల ఏడో తేదీన కంచిలి నుంచి ప్రారంభించనున్న బీసీ రథాయాత్రను విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ నర్తు రామారావు కోరారు. ఈ మేరకు ఆయన నియోజకవర్గ బీసీ ప్రజాప్రతినిధులతో కలిసి కంచిలిలోని రాధాకృష్ణ ఆలయం ఆవరణలో మంగళవారం సాయంత్రం విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా యాత్రకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ఆలా శివగోపి, ఇచ్ఛాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, కంచిలి, సోంపేట ఎంపీపీలు పైల దేవదాస్‌రెడ్డి, డాక్టర్ నిమ్మన దాస్, ఇచ్ఛాపురం పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్రయాదవ్, ఇప్పిలి కృష్ణారావు, తడక జోగారావు, పిలక సంతోష్, కొత్తకోట శేఖర్, నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షుడు బుడ్డెపు త్రినాథ్, మురపాల ధర్మారావు యాదవ్ పాల్గొన్నారు.

బీసీ రథాయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

టెక్కలి: ఈ నెల 7, 8 తేదీల్లో జిల్లాలో నిర్వహించనున్న బీసీ రథాయాత్రను జయప్రదం చేయాలని డీసీసీ అధ్యక్షుడు పేడాడ పరమేశ్వరరావు కోరారు. ఈ మేరకు మంగళవారం టెక్కలి మండలం పాత నౌపడ సమీపంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రథాయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. యాత్రకు తమ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పి.చంద్రపతి, సభ్యులు కె.రాము, అమిరుల్లా బేగ్ ఉన్నారు.

సోంపేట: బీసీ సాధికారత కోసం నిర్వహించే రథాయాత్రను విజయవంతం చేయాలని బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి బీన ఢిల్లీరావు అన్నారు. మంగళవాం బీసీ సంఘం ఆధ్వర్యంలో గోడపత్రికలు ఆవిష్కరించారు. ఈ నెల ఏడో తేదీన నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాల్లో యాత్ర జరుగుతోందన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సంఘ నాయకులు టి.ధర్మారావు, ఇరోతు శ్రీనివాస్, ఆదినారాయణ ఉన్నారు.

రైతులకు రైస్‌మిల్లర్లు సహకరించాలి



మాట్లాడుతున్న ఈశ్వరమ్మ

కోటబొమ్మాళి: మండలంలోని 38 పంచాయతీల్లోని రైతుల నుంచి 27 ఆర్‌బీకేల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరలో ప్రారంభించనున్నామని రైస్‌మిల్లర్లు సహకరించాలని తహసీల్దార్ జామి ఈశ్వరమ్మ సూచించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మండలంలోని 34 మంది రైస్‌మిల్లర్లతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం పటిష్టమైన ప్రణాళికతో ధాన్యం సేకరణకు సిద్ధమైందన్నార. అందువల్ల రైతులకు ఎటువంటి ఇబ్బందుల్లేకుండా మిల్లులకు తెచ్చిన ధాన్యం బస్తాలను రైస్‌మిల్లర్లు సకాలంలో దింపి సహకరించాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్ రఘుపతి మధు, సీఎస్‌టీటీ కె.రాము, ఆర్ఐ శివరామకృష్ణ పాల్గొన్నారు.

ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ



గ్యాస్ స్టౌలను అందజేస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వంద మంది నిరుపేదలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లను మంగళవారం పంపిణీ చేశారు. ఉజ్వల యోజన పథకంలో భాగంగా సుమారు రూ.6,300 విలువగల గ్యాస్ సెట్ (స్టౌ, నిండు గ్యాస్ సిలిండర్, రెగ్యులేటర్, వైర్, బాండు, బుక్)ను కాశీబుగ్గ హెచ్‌పీ గ్యాస్ కార్యాలయం వద్ద అందజేశారు. కనెక్షన్ పొందిన వారికి సిలిండర్‌పై ప్రతినెల రూ.300 సబ్సిడీని కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్రాయి బాలక్రిష్ణ యాదవ్, హెచ్‌పీ గ్యాస్ డీలర్ ఏవీకే శాస్త్రి, బీమ్ సింగ్, సిబ్బంది దివ్య, ఈశ్వరరావు ఉన్నారు.

రీసర్వేపై రైతులకు అవగాహన



సర్వేపై అవగాహన కల్పిస్తున్న సర్వేయర్ నాగేశ్వరరావు

కంచిలి: గోకర్ణపురం రెవెన్యూ పరిధిలో భూముల రీసర్వే ప్రక్రియపై స్థానిక రైతులకు అవగాహన అవసరమని మండల సర్వేయర్ నాగేశ్వరరావు అన్నారు. స్థానిక సచివాలయంలో ఈ మేరకు స్థానిక సర్పంచ్ యారడి ఆనందరావు అధ్యక్షతన రైతులకు అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. బుధవారం నుంచి చేపట్టబోయే రీసర్వేకు రైతులంతా సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలో రీసర్వే చేయదల్చిన భూముల వివరాలను వెల్లడించారు. సమావేశంలో స్థానిక ఎంపీటీసీ సభ్యుడు దుర్గాసి మాధవరావు, రైతులు పాల్గొన్నారు.

ఇంటింటికీ కుళాయి పనులు ప్రారంభం



పనులను పరిశీలిస్తున్న కోఆప్షన్ సభ్యుడు సంతోష్‌కుమార్ తదితరులు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ 20వ వార్డు పరిధిలో ఇంటింటికీ మంచినీటి కుళాయి ఏర్పాటు చేసే పనులు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఇటీవల మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు రూ.100 కోట్లతో జంట పట్టణాలకు మంచి నీరు అందించే పథకానికి శంకుస్థాపన చేశారు. తాజాగా ప్రధాన వీధులను కలుపుతూ పైపులైన్ వేసే పనులు మొదలు పెట్టారు. 20 వార్డు శివాజీ నగర్‌లో పనులు జోరుగా జరుగుతున్నాయి. మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్ కుమార్, మద్దిల రాజు, మార్పు శ్యామ్, బమ్మిడి బాలకృష్ణ పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

సారవకోట: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని తహసీల్దార్ హనుమంతరావు అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో బాల్య వివాహాల నివారణపై ఐసీడీఎస్, ఐసీడీపీఎస్ ఆధ్వర్యంలో మండల కమిటీ ప్రతినిధులు మంగళవారం సమావేశం నిర్వహించారు. బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే అనర్థాలపై సచివాలయ సిబ్బంది, ఎంఎస్‌కేలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామ వలంటీర్లు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎంపీడీఓ రాంబాబు, సీడీపీఓ హెచ్.కె.కామాక్షి, ఈఓపీఆర్డీ రేణుక, ఎంఈఓ ఎం.వి.రమణ, ఎంఎంఎస్ అధ్యక్షురాలు లక్ష్మి పాల్గొన్నారు.

నేడు అంబేడ్కర్ విగ్రహం పునఃప్రతిష్ట

మందస: మేజరు పంచాయతీ మందస పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని బుధవారం పునఃప్రతిష్టించనున్నట్టు షెడ్యూల్డు కులాల సంక్షేమ సంఘం నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా వర్ధంతి సభ కూడా అంబేడ్కర్ విజ్ఞానమందిర్‌లో ఉదయం తొమ్మిది గంటలకు జరుగుతుందన్నారు.

ఘనంగా ముత్యాలమ్మ సంబరం



అమ్మవారిని ఊరేగిస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని కేసుపురం గ్రామ దేవత, కోర్కెలు తీర్చే కరుణామయి ముత్యాలమ్మ అమ్మ వారికి గ్రామ ప్రజలు మంగళవారం ఘనంగా సంబర మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ప్రతిమ గజముద్దను మహిళలు భక్తి శ్రద్ధలతో మేళతాళాలు, మంగళ వాయిద్యాలతో ఊరేగించి మొక్కులు తీర్చుకున్నారు.

తీర ప్రాంతంలో అధికారుల పర్యటన



మత్స్యకారులతో మాట్లాడుతున్న ఆర్డీవో తేజ్‌భరత్

వజ్రపుకొత్తూరు: తుఫాన్ ప్రభావం నేపథ్యంలో మత్స్యకార గ్రామాల్లో పలాస ఆర్డీవో తేజ్‌భరత్, తహసీల్దార్ బి.అప్పలస్వామి, వైస్ ఎంపీపీ వంకలరాజు మంగళవారం పర్యటించారు. మంచినీళ్లపేట గ్రామంలో మత్స్యకారులతో సమావేశమయ్యారు. సురక్షిత ప్రాంతాల్లో వలలు, బోట్లను భద్రపరచాలని, ప్రజలు ఇళ్ల లోనే ఉండాలని అప్రమత్తం చేశారు. అవసరమైతే కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని సూచించారు.

ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలి



పరిశీలిస్తున్న జోగారావు

సోంపేట: రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెట్టాలని పలాసపురం సర్పంచ్ తడక జోగారావు అన్నారు. ఆర్గానిక్ ఎరువులతో పలాసపురంలో సాగు చేస్తున్న ఏటీఎం మోడల్ పద్ధతిని మంగళవారం పరిశీలించారు. కార్యక్రమంలో వీఏఏ జీవిత, మండల యాంకర్ శివానందం, ఐసీఆర్‌లు బల్ల రేవతి, బి.పుష్ప, పలువురు రైతులు పాల్గొన్నారు.

మంత్రి సతీమణికి సత్కారం



శ్రీదేవిని సత్కరిస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: కాశీబుగ్గలోని ఓ పాఠశాలలో సొండి కుల సంక్షేమ సంఘం ఆత్మీయ కలయిక మంగళవారం జరిగింది. కార్యక్రమంలో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సతీమణి శ్రీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెను సొండి కుల సంక్షేమ సంఘ కార్యవర్గ సభ్యులు, పెద్దలు సత్కరించారు.

విజయనగరం వెళ్లి.. పింఛన్ అందజేసి..



వెంకటరత్నానికి పింఛన్ అందజేస్తున్న వలంటీర్ కృష్ణ

కోటబొమ్మాళి: కిష్టుపురం గ్రామానికి చెందిన రొక్కం వెంకటరత్నం అనారోగ్యంతో విజయనగరంలోని కుమారుడు ఇంటి వద్ద ఉంటుంది. ఈమెకు ఈ నెలకు మంజూరైన వృద్ధాప్య పింఛన్‌ను గ్రామ వలంటీర్ దాసరి కృష్ణ మంగళవారం విజయనగరం వెళ్లి వెంకటరత్నానికి అందజేసి ఆదర్శంగా నిలిచారు.

కులగణన చారిత్రాత్మకం



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రామారావు

• ఎమ్మెల్సీ నర్తు రామారావు

కవిటి: రాష్ట్రంలో ఉన్న వివిధ కులాల స్థితిగతులను గుర్తించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణన చారిత్రాత్మక అంశమని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. ఎంపీడీవో పి.సూర్యనారాయణ అధ్యక్షతన కవిటి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ ప్రజాప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులతో కులగణనపై మంగళవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ నెల తొమ్మిదో తేదీ నుంచి నిర్వహించనున్న కులగణన ప్రక్రియను పంచాయతీలోని గ్రామవలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు నిర్వహించాలన్నారు. ఇందుకు సంబంధించి ఇంటింటికీ వెళ్లి వారి సామాజిక స్థితిగతులు, ఆధార్, రేషన్‌కార్డు, భూముల వివరా లు, ఉద్యోగ వివరాలను కులగణనలో నమోదు చేయనున్నారు. సమావేశంలో తహసీల్దార్ పి.శేఖర్, ఆర్‌డబ్ల్యుఎస్ డీఈఈ పీఎల్ఎన్ ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో రైతులకు ప్రయోజనం



ఏటీఎం విధానంలో సాగు చేసే పద్ధతిని పరిశీలిస్తున్న శివానందం

కంచిలి: ప్రకృతి వ్యవసాయ విధానంతో పంటలను సాగుచేయడం వలన రైతుకు మంచి ప్రయోజనం చేకూరుతుందని మండల యాంకర్ టి.శివానందం అన్నారు. చిన్నకొజ్జిరియా పంచాయతీ పరిధి చంద్రపుట్టుగ గ్రామంలో కంచమ్మ వీవోలో ప్రతిభ కలిగిన సంఘ సభ్యురాలు చెత్త భారతి కొబ్బరి తోటలో ఏటీఎం మోడల్‌లో వివిధ రకాల కూరగాయల సాగు చేపట్టే విధానాన్ని మంగళవారం ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. ఈ విధానంలో నాలుగు అడుగుల బెడ్, ఒక అడుగు కాలువ తీసుకొని ముందుగా ఆకు కూరలు, కూరగాయలు, తీగజాతి మధ్య మధ్యలో మొక్కజొన్న విత్తనాలు వేసుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈ విధానంలో సాగు చేయడం వలన రైతులకు 365 రోజులు ఆదాయం, ఆరోగ్యం లభిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ఐసీఆర్‌పీ మీన, భవాని, రోహిణి, వీఓఏ మోహనరావు పాల్గొన్నారు.

మందస వెళ్లేందుకు సూచీ బోర్డు ఏర్పాటు



హైవేపై బోర్డులు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

మందస: జాతీయ రహదారి నుంచి మందస పట్టణానికి రావడానికి ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యేవారు. హైవే నుంచి సుమారు ఐదు కిలోమీటర్లు లోపలకు రావడానికి ఎటువంటి సూచీ బోర్డులు కానీ, ఇండికేషన్ కానీ ఏర్పాటు చేయలేదు. దీంతో నిత్యం తిరిగినవారు తప్ప కొత్తవారు, అధికారులు మందసకు కొత్తగా వచ్చేవారు జాతీయ రహదారి నుంచి ఎక్కడ మందస వైపు తిరగాలో తెలియక తికమక పడేవారు. కొంతమందైతే ఈ దారిని దాటుకుని ముందుకు వెళ్లి.. కనబడిన వారి అడిగి మళ్లీ వెనక్కి వస్తుండేవారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకున్న వాసుదేవ పెరుమాళుని ప్రధాన అర్చకుడు గోపినంబాళ్ల దాసుకూర్మాచార్యులు జాతీయ రహదారి నుంచి మందసకు వచ్చే జంక్షన్‌లో సూచీబోర్డులను మంగళవారం ఏర్పాటు చేశారు. వాసుదేవుని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు కూడా మందసను గుర్తించడానికి సులువుగా మారింది. కార్యక్రమంలో శ్రీరామానుజ యూత్, స్వామి భక్తులు పాల్గొన్నారు.

పెద్దతామరాపల్లిలో తుఫాన్ కంట్రోల్‌రూమ్ ఏర్పాటు



కంట్రోల్ రూమ్‌ను పరిశీలిస్తున్న వెంకటరమణ

నందిగాం: పెద్దతామరాపల్లి సచివాలయంలో తుఫాన్ కంట్రోల్ రూమ్‌ను అధికారులు ఏర్పాటు చేశారు. డివిజినల్ పంచాయతీ అధికారి ఇప్పిలి వెంకటరమణ మంగళవారం కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి సిబ్బంది 24 గంటలూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. ఎక్కడైన ఇబ్బందులు తలెత్తితే కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని సూచించారు. అనంతరం నందిగాం సచివాలయంను సందర్శించి సున్నం, బ్లీచింగ్ పౌడర్ నిల్వలను పరిశీలించారు. ఈయన వెంట పంచాయతీ కార్యదర్శులు చంద్రశేఖర్, లత, ధర్మారావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జద్యాడ జయరాం ఉన్నారు.

రైతులను ఆదుకోవాలని వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న రైతుసంఘ నాయకులు

మందస: సరైన వర్షాలు లేక పంటలను నష్టపోయిన రైతులను ఆదుకోవాలని మహేంద్ర రైతు సంఘం నాయకులు బెస్త కామేశ్వరరావు, కొర్ల హేమారావు చౌదరి కోరారు. ఈ మేరకు తహసీల్దార్ బడే పాపారావుకు మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు. అరకొరగా పండిన ధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే అంబుగాం గ్రామం కేంద్రంగా గోవుల అక్రమ రవాణా జరుగుతుందని, దీనిపై సంబంధిత వ్యాపారిని మందిలించినప్పటికీ ప్రక్రియ ఆగడం లేదని.. చర్యలు తీసుకోవాలని కోరారు. పశువుల అక్రమ రవాణాపై ఎస్ఐకి కూడా ఫిర్యాదు చేశారు.

• ఇంటింటికీ సంక్షేమం



సంక్షేమాన్ని వివరిస్తున్న గృహసారథులు

ఇచ్ఛాపురం రూరల్: ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతున్నాయని పార్టీ నాయకుడు రంగాల జానీ అన్నారు. మంగళవారం బిర్లంగి గ్రామ సచివాలయం పరిధి మశాఖపురంలో 'వైఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా గృహ సారథులతో కలసి ఇంటింటికి వెళ్లి బ్రోచర్లు అందజేశారు.